RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

*The Pride of Telugu national daily*



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శనివారం 10-10- 2026 సంపుటి : 6 సంచిక : 239 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి



2లో

- కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టి ప్రజా అవసరాలకు వినియోగించాలి
- వైద్యం, విద్య, తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- దిశ కమిటీ సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

## జనగణన రెండో దశను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

- ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి జనగణనలో నమోదు కావాలి
- ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని జనగణన పరిధిలోకి తీసుకురావాలి
- భారత రిజిస్ట్రార్ జనరల్ & జనగణన కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్



2లో

## ఎల్‌నినోపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి





- 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం
- ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చ
- ఇప్పటికే కేంద్రాన్ని రూ.20 వేల కోట్ల.. 
- సాయం కోరిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, **అభ్యుదయం**

రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కరువు ఛాయలు, చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. దీనిపై ఈ నెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై వారితో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్తు డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

మిగతా 2లో

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా కల్వకుంట్ల కవిత

- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతాం
- అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శ



హైదరాబాద్, **అభ్యుదయం**

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని ఆమె పూరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్, వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల ఓటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన విషయంలో యువతను మోసం చేస్తోందని కవిత ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా, ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ

- మిగతా 2లో పేజిలో

## కేంద్ర ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలి



- తొలగించిన ఓటర్లపై సమగ్ర విచారణ జరపాలి
- ఫారం-7 దరఖాస్తులు, ఈవీఎంలపై అనుమానాలను నివృత్తి చేయాలి
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్

2లో

## రేవంత్.. రాజగోపాల్ మధ్య రగులుతున్న రాజకీయ వైరం

- రేడియల్ రోడ్డు టెండర్లపై కోర్టుకు
- మంత్రి పదవిపై ముదిరిన విభేదాలు
- టెండర్ ప్రక్రియ నుంచి సుశీ ఇన్ ఫ్రాను తప్పించడంపై అసంతృప్తి
- న్యాయపోరాటంతో ప్రత్యక్ష యుద్ధం ప్రకటించిన ఎమ్మెల్యే
- రాష్ట్ర ప్రభుత్వ అత్యుత్సాహంపై తెలంగాణ హైకోర్టు అభ్యంతరం



హైదరాబాద్, **అభ్యుదయం**

: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మధ్య రగులుతున్న రాజకీయ వైరం రేడియల్ రోడ్డు టెండర్ల సాక్షిగా పతాక స్థాయికి చేరింది. మంత్రి పదవి దకలేదన్న అసంతృప్తితో మొదలైన విభేదాలు వ్యాపార కాంట్రాక్టుల కేటాయింపులపై ప్రభావం చూపే స్థాయికి చేరాయి. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిబంధనలను తుంగలో తొక్కి తమ సంస్థను పకనపెట్టిందని ఆరోపిస్తూ.. రాజగోపాల్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ సొంత పార్టీ సరార్‌పైనే హైకోర్టులో యుద్ధం ప్రకటించింది. మంత్రివర్గ విస్తరణ విషయంలో సీఎం

మిగతా 2లో

## 34 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలకు చంద్రబాబు దగా



- అమలుకు చట్ట సవరణ చేయాలని చంద్రబాబుకు తెలియదా..?
- బీసీలు అమాయకులనే రిజర్వేషన్ల పేరుతో బాబు రాజకీయాలు
- చంద్రబాబు గారడీని గుర్తించి తగిన బుద్ధి చెప్పాలిందే
- శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ

2లో

## జనగణన రెండో దశను ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

అమరావతి, జనగణన రెండో దశ అయిన జనాభా గణనను అత్యంత నాణ్యతతో, ఖచ్చితత్వంతో, నిర్ణీత కాలవ్యవధిలో విజయవంతంగా నిర్వహించాలని భారత రిజిస్ట్రార్ జనరల్ ఒ జనగణన కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ప్రధాన జనాభా గణన అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని జనగణన పరిధిలోకి తీసుకురావాలని, ఎవరూ మినహాయింపుకు గురికాకుండా పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. శుక్రవారం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన 'జనగణన--2027 జనాభా గణనపై రాష్ట్రస్థాయి ప్రధాన జనగణన అధికారుల సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జనగణన మొదటి దశ అయిన గృహాల జాబితా తయారీ, గృహ గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జనగణన అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టి కృషితో ఈ ప్రక్రియను నిర్ణీత సమయంలో, నాణ్యతతో పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రెండో దశను కూడా విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తాం



గత పాలనలో భూములకు భద్రత లేకుండా పోయిందని, ఆక్రమణలు, దందాలు, భూ వివాదాలతో రెవెన్యూ వ్యవస్థను దెబ్బతీశారని ముఖ్యమంత్రి విమర్శించారు. ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకుని, సర్వే రాళ్లపై రాజకీయ నాయకుల బొమ్మలు పెట్టారని వ్యాఖ్యానించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములపై వివాదాలు సృష్టించారని, అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశామని తెలిపారు. గతంలో రాజకీయంగా వ్యతిరేకంగా ఉన్నవారి భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 16.48 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించామని వెల్లడించారు. కంగుంది, అమలాపురం, శెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో వివాదాల్లో ఉన్న 41 వేల ఎకరాలకు విముక్తి కల్పించామని చెప్పారు. ప్రకాశం జిల్లాలో నాలుగు మండలాల్లోని 2,315 ఎకరాల గర్భ కంద్రిక భూముల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని వివరించారు. పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకే ప్రతినెలా ప్రజల ముందుకు వస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సక్రమంగా పూర్తయ్యేంత వరకూ రైతుల వద్దకు వస్తూనే ఉంటానని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతోనే తాను స్వయంగా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 40.58 లక్షల పట్టా దారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశామని వెల్లడించారు. అక్టోబరులోనే 790 గ్రామాల్లో నాలుగు లక్షలకు పైగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. ఇంకా పంపిణీ చేయాల్సిన 51 లక్షల పాస్ పుస్తకాలకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, అర్హులైన రైతులందరికీ అందిస్తామని చెప్పారు. చిట్టచివరి రైతు వరకూ పారదర్శకంగా హక్కు పత్రాలు అందించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

## ఎల్‌నినోపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టి



రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడంతోపాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. మంత్రులతో నిర్వహించే సమావేశంలో వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై చర్చించే అవకాశముంది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్న కల్వకుంట్ల కవిత




విధానాలపై యువత తమ తీర్పును వెల్లడించాలని కోరారు.టీఆర్ఎస్ పార్టీ అంటేనే ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక అని కవిత పేర్కొన్నారు. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో తమ పార్టీ తరఫున సమర్థులైన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.యువత, నిరుద్యోగులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో ఓటరుగా నమోదు చేసుకోవాలని, తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కల్వకుంట్ల కవిత కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



మేడ్చల్--మల్కాజ్‌గిరి, అక్టోబర్ 9
ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సూచించారు.
మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల పనితీరు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, దిశ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార నాణ్యతను మెరుగుపరచాలి
అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. పోషకాహార నాణ్యతపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారుల సంఖ్య తక్కువగా ఉన్న కేంద్రాలు, సరైన మౌలిక వసతులు లేని అంగన్‌వాడీ కేంద్రాలను అవసరాన్ని బట్టి స్థానిక కమ్యూనిటీ హాళ్లకు తరలించే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలో ప్రజాప్రతినిధుల దృష్టికి వచ్చే చిన్నపాటి సమస్యలను సాధ్యమైనంతవరకు సామరస్యపూర్వకంగా, చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలి

జిల్లాలో ప్రభుత్వ స్థలాలు, పార్కుల కోసం కేటాయించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఈటల రాజేందర్ కోరారు. గుర్తించిన ఖాళీ ప్రభుత్వ స్థలాలకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ప్రహరీ గోడలు నిర్మించాలని సూచించారు. ఆయా స్థలాలను పిల్లల పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని పేర్కొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలి

హైదరాబాద్ అక్టోబర్ 09
కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. తొలగించిన ఓటర్లపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు.
ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాల్సి ఉండగా, ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయాలతో ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్లు సైతం 14 సందర్భాల్లో విభేదించారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాలే ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు తలెత్తడానికి కారణమవుతున్నాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం ఓట్ల తొలగింపు విషయంలో అనుసరిస్తున్న విధానంపై రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక ప్రైవేటు సంస్థను ఉపయోగించుకుని పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించారని ఆరోపించారు.

## గోదావరి-కావేరి లింక్‌పై కీలక ప్రతిపాదనలు!

చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలను ప్రస్తావిస్తూ.. దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, సుపరిపాలనతో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యం వైపు దేశాన్ని నడిపిస్తున్నారని చంద్రబాబు అభినందించారు.గోదావరి వరద జలాల్లో కొంత భాగాన్ని సమర్థంగా వినియోగించి దక్షిణాది రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చేలా నదుల అనుసంధానంపై సాంకేతిక అధ్యయనం చేపట్టాలని చంద్రబాబు ప్రతిపాదించారు. గోదావరి--కావేరి అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రస్తుతం గోదావరి నుంచి సముద్రంలోకి భారీగా నీరు వెళ్లిపోతున్న నేపథ్యంలో ఈ నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించే మార్గాలను పరిశీలించాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు పురోగతి, నిర్మాణం, పునరావాస పనులపైనా చంద్రబాబు వివరాలు అందించారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాష్ట్రంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, దీనికి కేంద్రం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు. 2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఘాట్లు, రహదారులు, పారిశుద్ధ్యం, భద్రత తదితర మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడి వ్యవసాయ రంగంపై ప్రభావం పడిందని చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. 2026 ఖరీఫ్ సీజన్‌లో 21 జిల్లాల్లోని 388 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు మధ్య సాధారణ వర్షపాతంతో పోలిస్తే 53.4 శాతం లోటు నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కరువు నివారణ, రైతులకు ఉపశమన చర్యల కోసం ప్రత్యేక కేంద్ర సాయం అందించాలని సీఎం కోరారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ వంటి కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. విశాఖ మెట్రో, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు ఆమోదం కోసం ప్రధాని వద్ద ప్రతిపాదనలు ఉంచనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. అదే సమయంలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, వ్యవసాయ రంగంలో కొత్త సంస్థల ఏర్పాటు, బాహ్య సహాయంతో అమలవుతున్న ప్రాజెక్టులకు కేంద్ర వాటా వంటి అంశాలపైనా సీఎం చర్చించారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన ఈ భేటీలో.. ముఖ్యంగా నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారంగా గోదావరి--కావేరి అనుసంధానానికి కేంద్రం నుంచి వచ్చే స్పందనపై ఆసక్తి నెలకొంది.

## రేవంత్.. రాజగోపాల్ మధ్య రగులుతున్న రాజకీయ వైరం

రేవంత్‌రెడ్డి వైఖరితో రాజగోపాల్‌రెడ్డి బాహాటంగానే విభేదిస్తూ వస్తున్నారు.తనను రాజకీయంగా అణచివేసేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయంతో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ప్రాజెక్టుల టెండర్లను కూడా దక్కకుండా చేసి వ్యాపారపరంగా అణచివేసే కుట్ర చేస్తున్నారని కోమటిరెడ్డి వర్గం భావిస్తున్నది. రాజగోపాల్‌రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న సుశీ ఇన్‌ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్‌ను అత్యంత వ్యూహాత్మకంగా టెండర్ ప్రక్రియ నుంచి గెంటివేశారని కోమటిరెడ్డి వర్గం ఆరోపిస్తున్నది. తమ వ్యాపార మూలాలపై దెబ్బకొట్టేందుకే ప్రభుత్వ యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా వ్యవహరించిందన్న భావనతో, ఈ వ్యవహారాన్ని న్యాయపోరాటం ద్వారానే తేల్చుకోవాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కోర్టును ఆశ్రయించినట్టు చెప్తున్నారు.

అనుభవ ధ్రువీకరణ పేరుతో అనర్హత వేటు

కొత్వాల్‌గూడ (బుద్వేల్ ) ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి నాచారం సమీపంలోని జాతీయ రహదారి-167ఎన్ వరకు 81.15 కిలోమీటర్ల మేర రేడియల్ రోడ్డు-2 నిర్మాణానికి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) మూడు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచింది. బుద్వేల్ -షాబాద్ మధ్య 29.50, షాబాద్ -గూడూరు మధ్య 27, గూడూరు-నాచారం మధ్య 24.65 కిలోమీటర్ల సాగే ఈ ప్రాజెక్టు బిడ్డింగ్‌లో సుశీ ఇన్‌ఫ్రా పాల్గొన్నది. అక్టోబర్ 7న ప్రకటించిన సాంకేతిక బిడ్ ఫలితాల్లో ఈ సంస్థను అనర్హమైనదిగా అధికారులు తోసిపుచ్చారు. అనుభవ ధ్రువీకరణ పత్రంపై ఎస్‌ఈ కౌంటర్ సంతకం లేదనే సాంకేతిక కారణాన్ని తెరపైకి తెచ్చి సంస్థ బిడ్‌ను తిరస్కరించడం రాజకీయ కుట్రలో భాగమేనని సుశీ ఇన్‌ఫ్రా ఆరోపించింది.
ప్రభుత్వ అత్యుత్సాహంపై అభ్యంతరంఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుశీ ఇన్‌ఫ్రా దాఖలు చేసిన మూడు పిటిషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ విజయసేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదిస్తూ, కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖకు చెందిన ఈఈ సర్టిఫికెట్ జారీచేశారని, ఉపరిశీలించకుండానే కాంట్రాక్టు తిరస్కరించడం అన్యాయమని పేరొన్నారు.

## 34 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలకు చంద్రబాబు దగా

విజయనగరం,, రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తామని 34 శాతం రిజర్వేషన్ల పేరుతో హామీ ఇచ్చి ఇప్పుడు వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి మోసానికి గురి చేశారని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. బీసీలకు నిజంగా న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, డబుల్ ఇంజిన్ సర్కారుగా చెప్పుకునే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రాజ్యాంగ సవరణ చేయించాలని ఆయన చంద్రబాబుకు సవాల్ చేసారు. అంతేకానీ కోర్టుల్లో నిలబడవని తెలిసి కూడా మభ్య పెట్టేలా నిర్ణయాలు తీసుకుని బీసీ వర్గాలను దగా చేయడం సరికాదని స్పష్టం చేశారు. విజయనగరంలోని జిల్లా వైఎస్సార్ సీపీసత్యనారాయణ మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు నిర్ణయం న్యాయపరంగా నిలబడుతుందా లేదా అనే విషయాన్ని ముందుగానే ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై లేదా అని ప్రశ్నించారు.

# ఢిల్లీని స్తంభింపజేయడం సమంజసమేనా?




ఢిల్లీలో రేపు(శనివారం) కాక్రోచ్ జనతా పార్టీ(జబ్రీ) నిరసన చేపట్టనున్న తరుణంలో అధికారులు ఆంక్షలు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు హాజరయ్యే వారిని నియంత్రించేందుకు నగరాన్నంతా స్తంభింపజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. పౌరుల ప్రాథమిక హక్కులు, నిరసనకారుల హక్కుల మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరాన్ని న్యాయస్థానం నొక్కిచెప్పింది.

ఈ మేరకు శుక్రవారంనాడు సుప్రీంకోర్టులో సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఢిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. న్యాయస్థానం దీనిపై జోక్యం చేసుకోవాలని కోరారు. ఇది శాంతియుత నిరసన అని, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. మరో సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ మాట్లాడుతూ.. అసమర్థత కారణంగా నగరం మొత్తాన్నీ బంద్ చేయలేరని వ్యాఖ్యానించారు.కాగా.. సీజేపీ నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. రాజధానికి వచ్చే పలు రైళ్లను రద్దు చేయడం సహా నిరసనకు అనుమతినిచ్చేందుకు నిరాకరించారు. అయితే నిరసనకు సంబంధించి పోలీసుల సూచనలు, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత)లోని సెక్షన్ 163 అమలుపై నోటీసులు, రైళ్ల రద్దు, యాప్ ఆధారిత ట్యాక్సీలపై ఆంక్షలకు సంబంధించిన మీడియా కథనాలతో కూడిన 16 పేజీల పత్రాన్ని న్యాయస్థానానికి సమర్పించారు పిటిషనర్లు. మతపరమైన ప్రార్థనా స్థలాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను పోలీసులు సంప్రదించడం, హోటళ్లు, హాస్టళ్లలో తనిఖీలు చేపట్టడం వంటి అంశాలనూ ప్రస్తావించారు. ఈ విషయమై జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ స్పందిస్తూ.. నిరసన తెలిపే హక్కులను సమర్థిస్తూనే అవి పూర్తిగా చట్టబద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. కానీ ఆ నిరసనల్ని అనుమతితోనే నిర్వహించాలన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.ఆంక్షలను పూర్తిగా తొలగిస్తే నిరసన తెలిపే వారి హక్కులను కూడా ప్రభావితం చేసే అవకాశముందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇరువర్గాల వాదనలు, వాస్తవ పరిస్థితులు తెలుసుకో కుండా సమతుల్య నిర్ణయానికి రావడం సాధ్యంకాదని పేర్కొంది. ఒకవైపు ప్రాథమిక హక్కులు కోరుతున్న పౌరులు తమ ఎదుట ఉన్నారన్న ధర్మాసనం.. మరోవైపు నిరసన చేపట్టాలనుకుంటున్న వారి వివరాలు మాత్రం తమవద్ద లేవని తెలిపింది. ఈ నేపథ్యంలో నిరసనకారుల వివరాలు, ఎంతమంది పాల్గొంటారనే వివరాలు సమర్పించాలని కోరింది. సంబంధిత అన్ని వివరాలతో న్యాయస్థానానికి హాజరవుతామని పిటిషనర్ల తరపు న్యాయవాదులు తెలిపారు.

## నోయిడాలోని జెవార్ ఎయిర్‌పోర్టుకు నరేంద్ర మోదీ పేరు.. ప్రకటించిన యూపీ సీఎం యోగి



ఉత్తర ప్రదేశ్, నోయిడాలోని జెవార్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు ప్రధాని నరేంద్ర మోదీ పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. యూపీ రాజధాని లక్నోలో శుక్రవారం ఉన్నతస్థాయి క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్టుకు ప్రధాని మోదీ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.గుజరాత్ సీఎంగా, ప్రధానిగా మోదీ ఇటీవలే 25 ఏళు పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మోదీ గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం యోగి చెప్పారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో వరుసగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీకి యోగి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో ఇండియా ప్రపంచవ్యాప్తంగా కొత్త గుర్తింపును పొందిందన్నారు. అలాగే, మానవతా విలువల్ని కాపాడారని ప్రశంసించారు. ఇదే సమయంలో మోదీ నాయకత్వంలో యూపీ వారసత్వపరంగా, అభివృద్ధి పరంగా కొత్త శకంలోకి అడుగుపెట్టిందన్నారు.మోదీకి, ఉత్తర ప్రదేశ్‌కు ఉన్న అనుబంధం ప్రత్యేకమైందని గుర్తు చేశారు. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య టీమిండియా స్పిరిట్ నడుస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో సమన్వయంతో పని చేస్తుందన్నారు. యూపీ మంత్రుల బృందం ప్రధానికి ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని వివరించారు. 2017లో యూపీలో బీజేపీ అధికారంలోకి రాకముందు పరిపాలనలో అసమర్థత కనిపించేదన్నారు. రాష్ట్రంఓ కనీస వసతులు కూడా ఉండేవి కావని గుర్తు చేశారు. కానీ, మోదీ ప్రభుత్వ పాలన, పనితీరును స్ఫూర్తిగా తీసుకుని ఇక్కడ ప్రభుత్వ పాలనను అమలు చేస్తున్నట్లు యోగి చెప్పారు.

అక్టోబర్ 10 నిరసన నేపథ్యంలో.. 57 మెట్రో స్టేషన్లు మూసివేత !
ఐవశ్రీష్టఱ వీవితీశీ ళ్ఖీఱశీఅం: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 10వ తేదీన భారీ నిరసన ప్రదర్శన చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ సిద్ధమైన విషయం తెలిసిదే. 57 మెట్రో స్టేషన్లకు చెందిన ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను మూసివేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌ను పోలీసులు రిక్వెస్ట్ చేశారు.

## అక్టోబర్ 10 నిరసన నేపథ్యంలో..

**57 మెట్రో స్టేషన్లు మూసివేత !**



న్యూఢిల్లీ: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అక్టోబర్ 10వ తేదీన భారీ నిరసన ప్రదర్శన చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ సిద్ధమైన విషయం తెలిసిదే. సర్ ప్రక్రియలో జరిగిన ఓట్ల చోరీ అంశం దృష్ట్యా.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ సీజేపీ డిమాండ్ చేస్తున్నది. అయితే శనివారం జరగనున్న నిరసన ప్రదర్శన నేపథ్యంలో.. ఢిల్లీ పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్ల(ఐవశ్రీష్టఱ వీవితీశీ ళ్ఖీఱశీఅం)కు చెందిన ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను మూసివేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ను రిక్వెస్ట్ చేశారు. శుక్రవారం రాత్రి 9 నుంచి , అక్టోబర్ 10వ తేదీన పరిస్థితి మెరుగుపడే వరకు మెట్రో స్టేషన్లను మూసివేయనున్నారు.రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియేట్, పటేల్ చౌక్, జన్‌పథ్, న్యూఢిల్లీ, మండీ హౌజ్, ఐటీవో, సుప్రీంకోర్టు, ఇంద్రప్రస్థ, కశ్మీర్ గేట్, కరోల్ బాగ్, ఐఎన్ఏ, హౌజ్ ఖాస్, లజ్‌పత్ నగర్, జామియా మిలియా ఇస్లామియా, సీలాంపుర్, వెల్కమ్, షాదార, రితాల, రోహిణి ఈస్ట్, రోహిణి వెస్ట్ స్టేషన్లు ఉన్నాయి. సంబంధిత అధికారులు, సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని డీఎంఆర్సీని పోలీసులు కోరారు. మరో వైపు తమ కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని సీజేపీ నేత అభిజీత్ దీప్కే తెలిపారు.

## అనకొండ ఫ్యామిలీ : మన్నె క్రిశాంక్

హైదరాబాద్ : అక్రమ ఆస్తులు సంపాదిస్తున్న అనుముల రేవంత్ రెడ్డి ఫ్యామిలీ రాష్ట్రంలో అనకొండ ఫ్యామిలీగా మారిందని బీఆర్ఎస్ లీడర్ మన్నె క్రిశాంక్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రేవంత్ అక్రమ ఆస్తుల ఆర్జనపై మాట్లాడారు.అక్రమ ఆస్తులపై ఎన్ని ప్రశ్నలు అడిగినా సీఎం , వారి అనుచరుల నుంచి ఎలాంటి స్పందన ఎందుకు రావడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. వాస్తవాలు ఉన్నాయనే భయంతో వారు వివరణ ఇవ్వడం లేదని విమర్శించారు.

తన క్రిమినల్ బ్రెయిన్‌తో హైదరాబాద్ నగరం మధ్యలోని 817 ఎకరాల భూములను తాకట్టు పెట్టి 12,818 వేల కోట్లకు పైగా రుణం తీసుకున్నారని ఆరోపించారు.

## భారత మూలాలున్న మహిళకు నోబెల్ శాంతి పురస్కారం




భారతీయ మూలాలున్న దక్షిణాఫ్రికాకు చెందిన నవనీతమ్ 'నవీ' పిళ్లైకి అరుదైన గౌరవం లభించింది. ఈ ఏడాది ప్రతిష్మాత్మక నోబెల్ శాంతి బహుమతి పిళ్లైని వరించింది. శాంతి, అంతర్జాతీయ చట్టాలను ప్రోత్సహించడానికి కృషి చేసినందుకు గాను నోబెల్ శాంతి పురష్కారానికి నవీ పిళ్లైని ఎంపిక చేసినట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నవనీతమ్ అంతర్జాతీయంగా మానవ హక్కుల కోసం విశేషంగా కృషి చేశారు. ఈమె పూర్వీకులు తమిళనాడుకు చెందిన వారు కాగా.. చాలా ఏళ్ల క్రితం అక్కడి నుంచి దక్షిణాఫ్రికాకు వలస వెళ్లారు. ఆమె పూర్వీకులు 1890లో దక్షిణాఫ్రికాలోని చక్కెర తోటలలో పనిచేయడానికి ఒప్పంద సేవకులుగా భారతదేశం నుంచి వెళ్లారు.

ఓంకారేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కమిటీ

బీజేపీ బీఎల్ఏపై కేసు నమోదు

ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల విభాగం హైకమిషనర్‌గా (2008–14) నవనీతమ్ పని చేశారు. 2003–2008 కాలంలో అంతర్జాతీయ నేర న్యాయస్థానం న్యాయమూర్తిగా పనిచేశారు. దక్షిణాఫ్రికాలో తొలి నల్లజాతి మహిళా న్యాయమూర్తిగానూ పిళ్లై అరుదైన ఘనత సాధించారు. నవనీతమ్ పిళ్లై తల్లిదండ్రులు శాంతమ్మ నాయుడు, నారాయణస్వామి నాయుడు. 1941లో ఈమె దక్షిణాఫ్రికాలోని నాటల్ ప్రావిన్స్‌లోని డర్బన్‌లో జన్మించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంఘర్షణలు దౌత్యం, ఒప్పందాలు, చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కారం అవుతున్నాయని నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. మరింత శాంతియుత ప్రపంచానికి అంతర్జాతీయ చట్టం ఓ పునాది అని.. ప్రస్తుతం అనేక సంఘర్షణలు, సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో ఇది అత్యంత అవసరమని నోబెల్ కమిటీ అభిప్రాయపడింది. గతేడాది వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోను ఈ నోబెల్ శాంతి బహుమతి వరించింది. దక్షిణ అమెరికా దేశంలో ప్రజాస్వామ్యం కోసం చేసిన పోరాటానికి గాను మచాడో నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నారు.

## భారత మూలాలున్న మహిళకు నోబెల్ శాంతి పురస్కారం

భారతీయ మూలాలున్న దక్షిణాఫ్రికాకు చెందిన నవనీతమ్ 'నవీ' పిళ్లైకి అరుదైన గౌరవం లభించింది. ఈ ఏడాది ప్రతిష్మాత్మక నోబెల్ శాంతి బహుమతి పిళ్లైని వరించింది. శాంతి, అంతర్జాతీయ చట్టాలను ప్రోత్సహించడానికి కృషి చేసినందుకు గాను నోబెల్ శాంతి పురష్కారానికి నవీ పిళ్లైని ఎంపిక చేసినట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నవనీతమ్ అంతర్జాతీయంగా మానవ హక్కుల కోసం విశేషంగా కృషి చేశారు. ఈమె పూర్వీకులు తమిళనాడుకు చెందిన వారు కాగా.. చాలా ఏళ్ల క్రితం అక్కడి నుంచి దక్షిణాఫ్రికాకు వలస వెళ్లారు. ఆమె పూర్వీకులు 1890లో దక్షిణాఫ్రికాలోని చక్కెర తోటలలో పనిచేయడానికి ఒప్పంద సేవకులుగా భారతదేశం నుంచి వెళ్లారు.ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల విభాగం హైకమిషనర్‌గా (2008–14) నవనీతమ్ పని చేశారు. 2003–2008 కాలంలో అంతర్జాతీయ నేర న్యాయస్థానం న్యాయమూర్తిగా పనిచేశారు. దక్షిణాఫ్రికాలో తొలి నల్లజాతి మహిళా న్యాయమూర్తిగానూ పిళ్లై అరుదైన ఘనత సాధించారు. నవనీతమ్ పిళ్లై తల్లిదండ్రులు శాంతమ్మ నాయుడు, నారాయణస్వామి నాయుడు. 1941లో ఈమె దక్షిణాఫ్రికాలోని నాటల్ ప్రావిన్స్‌లోని డర్బన్‌లో జన్మించారు.

## తమిళనాడు ఉప ఎన్నికల్లో సీఎం విజయ్ పార్టీ దూకుడు..

**రెండు స్థానాల్లోనూ ఘన విజయం**



అక్టోబరు 9 తమిళనాడులో ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం జోరుపెంచింది. రాష్ట్రంలో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ ఆ పార్టీ విజయబావుటా ఎగురవేసింది. మధురాంతకం, ధారాపురం అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి అయింది.

మధురాంతకంలో 17 వేల ఓట్లకుపైగా మెజార్టీతో కె.మరగతం కుమారవేల్ ఘన విజయం సాధించారు. ధారాపురంలో 10 వేల ఓట్లకుపైగా మెజార్టీతో పి.సత్యభామ గెలుపొందారు. తొలుత ఈ రెండు స్థానాల్లోనూ కౌంటింగ్ సమయంలో ఉత్కంఠ నెలకొనగా.. చివరకు టీవీకే అభ్యర్థులే గెలిచారు. ముఖ్యంగా మధురాంతకంలో టీవీకే అభ్యర్థి కె.మరగతం కుమారవేల్ క్రమంగా ఆధిక్యం పెంచుకున్నారు.ధారాపురంలో మాత్రం తొలి రౌండ్లలోభ్యర్థి భానుమతి ఆధిక్యంలో ఉన్నారు. ఆ తర్వాత టీవీకే అభ్యర్థి సత్యభామ పుంజుకుని ముందంజలోకి వచ్చారు. ఈ రెండు స్థానాల విజయంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కౌంటింగ్ కేంద్రాల వెలుపల టీవీకే కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. విజయ్ ఫొటోలు, టీవీకే జెండాలతో నినాదాలు చేస్తూ విజయోత్సాహం వ్యక్తం చేస్తున్నారు

## భారత సంతతి మహిళ నవనీతం నావి పిళ్లైకు నోబెల్ శాంతి బహుమతి



ఓస్లో: భారత సంతతి మహిళకు 2026 నోబెల్ శాంతి బహుమతి దక్కింది. ఈ యేటి నోబెల్ శాంతి బహుమతిని నవనీతం నావిపిళ్లై గెలుచుకున్నారు. ఓస్లోలోని నార్వేయన్ నోబెల్ కమిటీ ఈ అవార్డును ప్రకటించింది. శాంతి, అంతర్జాతీయ న్యాయ స్థాపన కోసం ఆమె తీవ్రంగా కృషి చేసినట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సమితి హై కమీషనర్‌గా 2008లో నావి పిళ్లై నియమితులయ్యారు. 2008, సెప్టెంబర్ ఒకటో తేదీన ఆమె ఆ పోస్టును స్వీకరించారు. సమగ్రమైన ప్రపంచ న్యాయం కోసం ఆమె పోరాటం చేశారు. యుద్ధ నేరాలు, మానవాళిపై నేరాలు, ఊచకోత లాంటి కేసుల్లో కచ్చితంగా ప్రాసిక్యూషన్ అమలు చేశారు.దక్షిణాఫ్రికాకు చెందిన పిళ్లై.. 1967లో తన స్వంత ప్రావిన్సు నాటల్‌లో ఆమె లా ప్రాక్టీస్ చేశారు. సామాజిక కార్యకర్తలకు గతంలో ఆమె డిఫెన్స్ అటార్నీగా చేశారు. రాబెన్ ఐలాండ్‌లో ఉన్న ఖైదీల హక్కుల కోసం ఆమె పోరాడారు. డర్బన్‌లో ఉన్న భారతీయ తమిళ కుటుంబంలో ఆమె జన్మించారు. వర్ణవివక్షకు వ్యతిరేకంగా ఆమె లీగల్‌గా వాదించారు. నెల్సన్ మండేలాకు ఆమె సపోర్టు ఇచ్చారు.దక్షిణాఫ్రికాలోని నాటల్ యూనివర్సిటీ నుంచి బీఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారామె. న్యాయ పట్టాలో మాస్టర్స్‌తో పాటు హార్వర్డ్ వర్సిటీ నుంచి జురిడికల్ సైన్స్‌లో డాక్టరేట్ చేశారు. 1941లో నవనీతం పుట్టారు.

అభ్యుదయం

శనివారం 10-10-2026

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు

**రైతు ప్రభుత్వం కాదు.. రైతుల రక్తం తాగే రాబందుల ప్రభుత్వం**

**విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు.. అన్నదాతల ఆందోళన**

**ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి**

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం నరసయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజం**

**తిమ్మాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ ధర్నా.. అడ్డుకున్న పోలీసులు, నాయకుల అరెస్టు**








వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 9: రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అన్నదాతలను నట్టేట ముంచిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం నరసయ్య, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలు, పరిపాలనా వైఫల్యాల కారణంగానే రాష్ట్రంలో విద్యుత్ కోతలు పెరిగిపోయాయని ఆరోపించారు. రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఖమ్మం హైవే రోడ్డులోని తిమ్మాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి కార్యక్రమ కన్వీనర్‌గా, వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దండు కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో రైతులు, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి బస్వాపురం నరసయ్య, గంట రవికుమార్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తనేని ధర్మారావు, కొండేటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ధర్నాను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**కాంగ్రెస్‌ది తుగ్లక్ పాలన: బస్వాపురం నరసయ్య**

ఈ సందర్భంగా బస్వాపురం నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వస్తే రైతులకు స్వర్గధామం చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కనీసం ఐదారు గంటలు కూడా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ తుగ్లక్ పాలన కారణంగా సకాలంలో విద్యుత్ అందక బోర్ల కింద సాగు చేస్తున్న వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు కళ్ల ముందే పంటలు ఎండిపోతుండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని, రైతుల రక్తం తాగే రాబందుల ప్రభుత్వమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

**ఎండిపోయిన ప్రతి ఎకరాకు పరిహారం ఇవ్వాలి: గంట రవికుమార్**

బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికార దాహం తప్ప రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. వరంగల్ జిల్లాలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని, చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లు వేసిన రైతులు ఇప్పుడు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ కోతల కారణంగా నష్టపోయిన రైతుల పంటలను వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన ప్రతి ఎకరా వరి పంటకు ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

**రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం: మల్లాడి తిరుపతిరెడ్డి**

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల కారణంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. విద్యుత్ అధికారులు అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి కరెంట్ కోతలు విధిస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ అందించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు బీజేపీ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ధర్నాను అడ్డుకున్న పోలీసులుతిమ్మాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ నాయకులు, రైతులు నిర్వహించిన ధర్నాను పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యుత్ కోతలను నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రైతుల సమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమను అడ్డుకోవడం సరికాదని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు మార్తనేని ధర్మారావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమట జగన్మోహన్ రెడ్డి, దేవర శీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతనకంటి శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, యాదగిరిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జలగం రంజిత్ రావు, సిద్ధం నరేష్, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, అమృతరావుతో పాటు జిల్లా బీజేపీ పదాధికారులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే కాన్షీరాం ఆశయం

**అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానేత**

**కాన్షీరాం ఆశయ సాధనకు బహుజనులంతా ఐక్యం కావాలి**

**బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజల భిక్షపతి గౌడ్**

**ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా కాన్షీరాం 20వ వర్ధంతి**

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 9 బహుజనుల రాజ్యాధికారం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహా ఉద్యమ నేత కాన్షీరాం అని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజల భిక్షపతి గౌడ్ కొనియాడారు. బహుజన ఉద్యమ నిర్మాత కాన్షీరాం 20వ వర్ధంతిని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ కరుణాకర్ ఆధ్వర్యంలో స్మారక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముంజల భిక్షపతి గౌడ్ కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముంజల భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సామాజిక అసమానతలు, కుల వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా దళిత బహుజనులను చైతన్యవంతులను చేసి, వారి హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు కాన్షీరాం అని పేర్కొన్నారు. పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన కాన్షీరాం బహుజనుల రాజకీయ చైతన్యం కోసం సైకిల్‌పై దేశవ్యాప్తంగా పర్యటించి, అణగారిన వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలన్నదే కాన్షీరాం ప్రధాన ఆశయమని అన్నారు. కుల వివక్ష లేని సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బహుజనులు విద్యావంతులై, చైతన్యవంతులై, సంఘటితంగా పోరాడినప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను, గౌతమ బుద్ధుడి సమానత్వ భావజాలాన్ని ఆచరణలో పెట్టేందుకు కాన్షీరాం కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బహుజనుల రాజకీయ సాధికారతకు బలమైన పునాదులు వేసిన గొప్ప నాయకుడని అభివర్ణించారు. అణచివేతకు గురైన వర్గాలను సంఘటితం చేసి, రాజకీయంగా చైతన్యపరిచిన కాన్షీరాం పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో దళితులు, బహుజనులను కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నారని ముంజల భిక్షపతి గౌడ్ విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజకీయ అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బహుజనులంతా తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాన్షీరాం కలలుగన్న సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగళ్ల కటయ్య, చుంచు స్వామి, కె. ప్రణయ్, గోపు రవి, గణేష్‌తో పాటు పలువురు జేఏసీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం మైనారిటీ చైర్మన్‌గా నియమితులైన చన్ను పాషాకు జాతీయ మానవ హక్కుల న్యాయవాది శ్రీ మున్నా అభినందనలు తెలిపారు.



అభ్యుదయం- కూకట్పల్లి (అక్టోబర్ 9): మహ్మద్ చున్ను పాషా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం మైనారిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

అక్టోబర్ 7, 2026 తేదీన జారీ చేసిన ఈ నియామక పత్రాన్ని మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ జారీ చేశారు. చున్ను పాషాను ఆయన కొత్త బాధ్యతల సందర్భంగా అభినందిస్తూ, మానవ హక్కుల న్యాయవాది మరియు వీఐపీ మానవ హక్కుల సంఘం జాతీయ డైరెక్టర్ అయిన మున్నా, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చున్ను పాషా మైనారిటీల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం మరియు ప్రజా సేవ కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మహ్మద్ సమీ (కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు), జుబేర్, మన్మథ రావు, ఫసియుద్దీన్ (చాచా), నజీర్, మోయిన్ మరియు అక్బర్‌లతో కలిసి చున్ను పాషాకు తమ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన కొత్త పాత్ర సంస్థాగత కార్యకలాపాలను బలోపేతం చేయడానికి మరియు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మైనారిటీ వర్గాల సమస్యలను పరిష్కరించడానికి అవకాశాలను కల్పిస్తుందని శ్రేయోభిలాషులు విశ్వాసం వ్యక్తం చేశారు.శ్ మున్నా, చున్ను పాషా తన కొత్త బాధ్యతలలో గొప్ప విజయం సాధించాలని మరియు ప్రజా సేవ, సమాజ సంక్షేమానికి అంకితమైన విజయవంతమైన పదవీకాలాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు.

# కూకట్‌పల్లి కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్‌గా చన్ను పాషా నియామకం

**.. బండి రమేష్ ఘన సన్మానం**






అభ్యుదయం - కూకట్‌పల్లి (అక్టోబర్ 09): కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ చైర్మన్‌గా నియమితులైన మొహమ్మద్ చన్ను పాషాను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా చన్ను పాషా బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం హేమ దుర్గా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బండి రమేష్ చన్ను పాషాకు శాలువా కప్పి, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, పార్టీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాజ్, పాషా, అక్బర్, సచిన్, బర్కత్ అలీ, ప్రసన్న కుమార్, అస్లాం, పర్వేజ్, రమణ, ఖాజా, రమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

**పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు డిజిటల్ గ్రంథాలయం ఎంతో ఉపయోగకరం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**భూపాలపల్లి జిల్లా గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం**



భూపాలపల్లి, అక్టోబర్ 9 :ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకు లకు డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించిన మంత్రి పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సాధారణ గ్రంథాలయాల్లో అందుబాటులో లేని పుస్తకాలను సైతం డిజిటల్ లైబ్రరీ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన అధ్యయన సామగ్రిని డిజిటల్ రూపంలో పొందవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు డిజిటల్ గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పట్టుదల, క్రమశిక్షణతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని యువతకు పిలుపునిచ్చారు.

10 కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు

భూపాలపల్లి జిల్లా గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుని 10 కంప్యూటర్లు, అవసరమైన ఫర్నిచర్ సమకూర్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. నిరుద్యోగ యువతకు ఆధునిక సాంకేతిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు పుస్తకాలు, అధ్యయన వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. యువత డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, లైబ్రేరియన్ శారదతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి.. మనూరు మండలంలో తీవ్ర విషాదం

**బట్టలు ఉతకడానికి వెళ్లి కుంటలో మునిగి అన్నదమ్ములు, మహిళ మృతి**

**కళ్లముందే జరిగిన ప్రమాదాన్ని గ్రామస్తులకు తెలిపిన కుమారుడు**







మనూరు / సంగారెడ్డి, అక్టోబర్ 8 :సంగారెడ్డి జిల్లా మనూరు మండలంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. బట్టలు ఉతకడానికి వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రమాదవశాత్తు కుంటలో మునిగి మృతి చెందారు. ఈ ఘటన మనూరు గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. మృతుల్లో ఇద్దరు అన్నదమ్ములు, ఒక మహిళ ఉండటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. మనూరు గ్రామ శివారులోని కుంట వద్దకు బట్టలు ఉతకడానికి నరసింహారెడ్డి (45), ఆయన సోదరుడు సంగమేశ్వర్ రెడ్డి (42), నరసింహారెడ్డి భార్య కృష్ణవేణి (38) వెళ్లారు. ఈ క్రమంలో ముగ్గురూ ప్రమాదవశాత్తు లోతైన నీటిలోకి జారిపడ్డారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి నట్లు సమాచారం.వారితో పాటు వెళ్లిన నరసింహారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ తన కళ్లముందే జరిగిన ప్రమాదాన్ని చూసి భయాందోళనకు గురయ్యాడు. వెంటనే గ్రామంలోకి పరుగులు తీసి జరిగిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశాడు. దీంతో గ్రామస్తులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.గాలింపు చర్యల్లో నరసింహారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి మృతదేహాలను కుంటలో నుంచి వెలికితీశారు. తీవ్ర అపస్మారక స్థితిలో ఉన్న కృష్ణవేణిని వెంటనే చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆమె కూడా మృతి చెందింది.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఒకేసారి ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. కళ్లముందే తల్లిదండ్రులు, బాబాయిని కోల్పోయిన హర్షవర్ధన్ పరిస్థితి స్థానికులను కలచివేసింది. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొందిసమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి [illegible] ఘటనపై కేసు [illegible] సమాచారం. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు.

# లక్షణాలు వచ్చేదాకా ఆగొద్దు!

## క్యాన్సర్‌పై ముందస్తు అప్రమత్తతే ప్రాణరక్షణ




మంచిర్యాల, అక్టోబర్ 09,క్యాన్సర్ లక్షణాలు బయటపడే వరకు వేచి చూడకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాపాయాన్ని నివారించవచ్చని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కిరణ్ మచ్చ సూచించారు. వ్యాధిని తొలిదశలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్తిన్ హోటల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో క్యాన్సర్ నివారణ, నిర్ధారణ, ఆధునిక చికిత్సా విధానాలపై ఆయన వివరించారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ తగ్గడం, అనారోగ్యక రమైన ఆహారం, మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు క్యాన్సర్ ముప్పును పెంచుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పొగాకు, గుట్కా వినియోగం నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణాల్లో ఒకటని చెప్పారు. దీర్ఘకాలంగా పొగతాగే వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం అధికంగా ఉంటుందని, నిరంతర దగ్గు లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు.నిర్లక్ష్యమే అసలు ప్రమాదంక్యాన్సర్ ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోవచ్చని, వ్యాధి ముదిరిన తర్వాత చికిత్స సంక్లిష్టంగా మారుతుందని డాక్టర్ కిరణ్ వివరించారు. రొమ్ములో నొప్పిలేని గడ్డలు కనిపించడం, రుతుక్రమం ఆగిన తర్వాత రక్తస్రావం జరగడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. మహిళలు వైద్యుల సూచనల మేరకు మామోగ్రఫీ, పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వయస్సు, కుటుంబ చరిత్ర, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి తగిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు. స్వయంగా మందులు వాడుతూ కాలయాపన చేయడం వల్ల వ్యాధి నిర్ధారణ ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆరోగ్యంపై అనుమానం కలిగించే మార్పులు కనిపించినప్పుడు నిపుణుల సలహా తీసుకోవాలని సూచించారు.అత్యాధునిక చికిత్సలతో మెరుగైన ఫలితాలుక్యాన్సర్ చికిత్సలో రోబోటిక్ శస్త్రచికిత్సలు, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, కార్-టి సెల్ థెరపీ వంటి ఆధునిక విధానాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో అధునాతన వైద్య సాంకేతికతతో చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వేయించిన ఆహార పదార్థాలను పరిమితంగా తీసుకుంటూ, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం అలవర్చుకోవాలని సూచించారు. ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచి, ముందస్తు పరీక్షల ను ప్రోత్సహించడం ద్వారా వ్యాధి భారాన్ని తగ్గించవచ్చన్నారు. సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి అంకం మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర కీలకం

**అయోధ్యలో ఎన్‌యూజే--ఐ జాతీయ మండలి ద్విదిన సమావేశం ముగింపు**

**పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు పలు తీర్మానాలు**






అయోధ్య,అక్టోబర్ 09 :

ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి భూపేంద్ర చౌధరి అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం తోపాటు ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేయడంలో మీడియా విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజల్లో నేటికీ అత్యంత విశ్వసనీయమైన వ్యవస్థగా మీడియా నిలుస్తోందని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ అధ్యక్షుడు సురేశ్ శర్మ అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ మండలి ద్విదిన సమావేశాలు అయోధ్యలోని హనుమాన్ బాగ్ ఆశ్రమంలో ఘనంగా ముగిశాయి. దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది పాత్రికేయ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాత్రికేయుల హక్కులు, సంక్షేమం, భద్రత, మీడియా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. సమావేశాన్ని ప్రారం భించిన మంత్రి భూపేంద్ర చౌధరి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి మీడియా రక్షణ కవచంలాం టిదని, సమాజానికి వాస్తవాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తుందని పేర్కొన్నారు. రాజకీయాల కంటే పాత్రికేయ రంగంపై ప్రజల్లో ఎక్కువ విశ్వాసం ఉందని అభిప్రాయపడ్డారు. డిజిటల్, సామాజిక మాధ్యమాల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముద్రిత మాధ్యమాల బాధ్యత మరింత పెరిగిందన్నారు. అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న ముద్రిత మాధ్యమ రంగాన్ని ఆదరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి, అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, కాశీలో విశ్వనాథ ఆలయ ప్రాంగణ అభివృద్ధి, వింధ్యాచల్ దేవాలయ ప్రాంత అభివృద్ధి వంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు ఊతమిచ్చాయని పేర్కొన్నారు. శ్రీరామ మందిర నిర్మాణ ఉద్యమంలో పాత్రికేయులు, మీడియా కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పాత్రికేయుల సంక్షేమానికి సంబంధించి సమావే శంలో ప్రస్తావించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పాత్రికేయుల పింఛను, గౌరవ భృతి పథకాల అంశాన్ని కూడా పరిశీలించాలని కోరుతానని తెలిపారు.

ప్రజల్లో మీడియాపై విశ్వాసం నిలబెట్టాలి

ఎన్‌యూజే--ఐ జాతీయ అధ్యక్షుడు సురేశ్ శర్మ [illegible] 24 [illegible] సంఘం కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశానికి 22 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారని చెప్పారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముద్రిత మాధ్యమాలు ఇప్పటికీ విశేష సేవలంది స్తున్నాయని పేర్కొన్నారు. వాస్తవాలు, ఆధారాలు, నిజాయితీతో కూడిన కథనాలే మీడియాపై ప్రజల విశ్వాసాన్ని నిలబెడతాయని అన్నారు. పాత్రికేయ విలువలు, వృత్తిపరమైన ప్రమాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాలను పాత్రికేయ వృత్తితో సమానంగా పరిగణించడం వల్ల మీడియా విశ్వసనీయతపై ప్రభావం పడుతోందని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలు వివాదాల్లో చిక్కుకున్నప్పటికీ, ఎన్‌యూజే--ఐ పాత్రికేయుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తోందని తెలిపారు.

పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు తీర్మానాలు

సమావేశంలో పాత్రికేయుల ప్రయోజనాల పరిరక్ష ణకు పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదిం చారు. వాటిలో ప్రధానంగా

పాత్రికేయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. పాత్రికేయులకు వేతన బోర్డును ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలి. ప్రస్తుత పత్రికా మండలి స్థానంలో విస్తృత అధికారాలతో మీడియా మండలిని ఏర్పాటు చేయాలి. మీడియా రంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. ముద్రిత మాధ్యమాలకు సంబంధించిన ప్రకటనల విధానంలో వివక్షను తొలగించి, సమాన అవకాశాలు కల్పించాలి. పాత్రికేయుల పింఛను, గౌరవ భృతి, సంక్షేమ పథకాలను విస్తరించాలి. ప్రజాస్వామ్యంలో మీడియా తన పాత్రను సమీక్షించుకుంటూ, వృత్తిపరమైన విలువలను కాపాడుకోవాలి. పాత్రికేయులకు అత్యధిక ఉపాధి కల్పిస్తున్న ముద్రిత మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు మరింత ఉదారంగా వ్యవహరించాలని ప్రతినిధులు కోరారు. ఉద్యోగులకు వేతన సంఘం ఏర్పాటు చేసినప్పటికీ, పాత్రికేయుల వేతన బోర్డు డిమాండ్ ఇంకా పెండింగ్‌లో ఉండటంపై సమావేశం అసంతృప్తి వ్యక్తం చేసింది.

పాత్రికేయ రంగంలో భవిష్యత్తు తరాలకు మెరుగైన వాతావరణాన్ని కల్పించేందుకు మీడియా తన బాధ్యతలను సమీక్షించుకోవాలని పిలుపు నిచ్చారు.

అయోధ్య నగర ఎమ్మెల్యే [illegible] మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో అయోధ్యను ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక, పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతోందన్నారు. శ్రీరామ మందిర నిర్మాణంతో పాటు నగర అభివృద్ధిలో పాత్రికేయులు, మీడియా ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

అయోధ్య జిల్లా కలెక్టర్ శశాంక్ త్రిపాఠి సమావేశానికి హాజరై జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, శ్రీరామ మందిర దర్శన ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాత్రికేయుల పాత్రను ప్రశంసిస్తూ, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో మీడియా సహకారం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. దేశవ్యాప్తంగా అయోధ్యకు సంబంధించిన సానుకూల సమాచా రాన్ని ప్రజలకు అందించాలని కోరారు. సమావేశంలో ఎన్‌యూజే--ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి త్రియుగ్ నారాయణ్ తివారీ కృతజ్ఞతలు తెలిపారు.

హనుమాన్ బాగ్ ఆశ్రమ మహంత్ జగదీశ్ దాస్ మహారాజ్ సమావేశ నిర్వహణకు అందించిన సహకారాన్ని సంఘం నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ముగింపు సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు అశోక్ మాలిక్ మాట్లాడుతూ, పరస్పర సహకారం, విశ్వాసంతో పాత్రికేయుల హక్కుల సాధనకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎన్‌యూజే--ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఉమేశ్ చతుర్వేది, కవితా రాజ్, బడే ప్రభాకర్, కార్యదర్శులు అదీప్ సోనీ, భవానీ జోషి, సంఘటనా కార్యదర్శి పురుషోత్తమ్ నాగరోనీ, రాజీవ్ శుక్లా తదితరులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సర్వేశ్ కుమార్ సింగ్ (ఉత్తరప్రదేశ్),ష్ట్ర రవీంద్ర వాజ్‌పేయి (మధ్యప్రదేశ్), రాకేశ్ ప్రవీర్ (బిహార్), కైలాష్ నాయక్ (ఒడిశా), హర్జిందర్ సింగ్ లాల్ (పంజాబ్), దీపక్ వశిష్ఠ్ (చండీగఢ్), బల్దేవ్ శర్మ (ఝార్ఖండ్), టి. అనిల్ కుమార్ (తెలంగాణ), సంభాద్రి కృష్ణ (ఆంధ్రప్రదేశ్), శ్యామ్ మారూ (రాజస్థాన్), బీర్బల్ శర్మ, బల్బీర్ ఠాకూర్ (హిమాచల్‌ప్రదేశ్), బల్జీత్ సింగ్ (హర్యానా), కవీంద్ర సింగ్ (ఢిల్లీ) తదితరులు తమ రాష్ట్రాల్లో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పాత్రికేయుల ఐక్యతను బలోపేతం చేస్తూ, వారి హక్కులు, భద్రత, సంక్షేమం కోసం సమష్టిగా పోరాడాలని జాతీయ [illegible] పిలుపునిచ్చింది.

## నానా పటేకర్ అంత్యక్రియలు అర్ధరాత్రి ఎందుకు నిర్వహించారంటే.. కుమారుడు వివరణ!



ప్రముఖ నటుడు నానా పటేకర్ అంత్యక్రియలు అర్ధరాత్రి నిర్వహించడంపై వచ్చిన విమర్శలకు ఆయన కుమారుడు మల్హార్ పటేకర్ స్పందించారు. అంత్యక్రియలను ఆలస్యంగా నిర్వహించడానికి గల కారణాలను వివరిస్తూ, కుటుంబం తీసుకున్న నిర్ణయం వెనుక ఉన్న పరిస్థితులను వెల్లడించారు. మరోవైపు, తన తండ్రి ఆశయాలను కొనసాగించడమే తమ ముందున్న ప్రధాన బాధ్యత అని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. నానా పటేకర్ పార్థివ దేహానికి గురువారం రాత్రి పుణెలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు వచ్చిన కథనాలు సినీ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఆయన కుమారుడు మల్హార్ పటేకర్ అంతిమ సంస్కారాలను పూర్తి చేసినట్లు సమాచారం. అయితే అర్ధరాత్రి సమయంలో అంత్యక్రియలు నిర్వహించడంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో మల్హార్ ఈ విషయంపై వివరణ ఇచ్చినట్లు కథనాలు పేర్కొన్నాయి.గోవా నుంచి నానా పటేకర్ భౌతికకాయాన్ని పుణెలోని ఫామ్‌హౌస్‌కు తీసుకురావడానికి ప్రయాణ పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయని మల్హార్ వివరించినట్లు సమాచారం. ముందుగా అనుకున్న సమయానికి చేరుకుంటామని భావించినప్పటికీ, రవాణా సహా ఇతర కారణాల వల్ల ఆలస్యమైందని తెలిపారు. దీంతో అంత్యక్రియలు నిర్వహించే సమయం కూడా మారిపోయిందని పేర్కొన్నారు. యతన తండ్రి మరణించిన తర్వాత అప్పటికే చాలా సమయం గడిచిపోయిందని మల్హార్ వివరించినట్లు కథనాలు వెల్లడించాయి. మరుసటి రోజు వరకు అంత్యక్రియలను వాయిదా వేయడం కంటే, అదే రోజు వీలైనంత త్వరగా అంతిమ సంస్కారాలు పూర్తి చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారని తెలిపారు.ఈ నిర్ణయం వెనుక ఎలాంటి ఇతర ఉద్దేశాలు లేవని, ప్రయాణంలో ఎదురైన ఆలస్యం కారణంగానే అంత్యక్రియలు రాత్రి వేళ నిర్వహించాల్సి వచ్చిందని ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. దీంతో అర్ధరాత్రి అంత్యక్రియలు నిర్వహించడంపై తలెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. నానా పటేకర్ మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ బాధ్యత అని మల్హార్ పేర్కొన్నట్లు వార్తలు వెల్లడించాయి. ముఖ్యంగా రైతుల సంక్షేమం, సమాజ సేవ కోసం నానా పటేకర్ చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేసినట్లు సమాచారం. నానా పటేకర్ స్థాపించిన 'నామ్ ఫౌండేషన్' ద్వారా రైతులకు సహాయం చేయడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సేవలను మరింత ముందుకు తీసుకెళ్లాలని కుటుంబం భావిస్తున్నట్లు మల్హార్ వివరించినట్లు కథనాలు పేర్కొన్నాయి. తన తండ్రి సమాజానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఆయన భావోద్వేగంగా చెప్పుకొచ్చారు. తన తండ్రి వంటి గొప్ప వ్యక్తులు చేసిన మంచి పనుల ద్వారా ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని మల్హార్ వ్యాఖ్యానించినట్లు వార్తలు వెల్లడించాయి. నానా పటేకర్ తన జీవితంలో ఎన్నో బాధ్యతలను నిర్వర్తించారని, మరణానికి ముందే తమకు కొన్ని బాధ్యతలు అప్పగించి వెళ్లారని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.

## గ్రీన్ కార్డు చర్యలు ప్రభావం చూపవు..

### 15వేల మందిని రిక్రూట్ చేసుకుంటాం: టీసీఎస్




న్యూఢిల్లీ: గ్రీన్ కార్డు ప్రోగ్రాంపై అమెరికా సర్కారు తీసుకున్న నిర్ణయం వల్ల తమ పనిపై ఎటువంటి ప్రభావాన్ని చూపదు అని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(ఃజూ) పేర్కొన్నది. విదేశీ వర్కర్లకు గ్రీన్ కార్డులు జారీ చేసే అంశంలో.. 8 ఐటీ కంపెనీలపై అమెరికా నిషేధాన్ని విధించింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజాంట్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ఆ జాబితాలో ఉన్నాయి. అమెరికన్ జాబ్ మార్కెట్‌లో స్థానికులకు ఉద్యోగాలు రావడం లేదన్న ఉద్దేశంతో అక్కడి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా నిర్ణయం పట్ల టీసీఎస్ స్పందిస్తూ.. తమ వర్క్‌ఫోర్స్ స్ట్రాటజీలో కానీ, కస్టమర్ ఎంగేజ్మెంట్‌లో కానీ ఎటువంటి ప్రభావం ఉండబోదని పేర్కొన్నది. తాము లోకల్ హైరింగ్‌పై ఫోకస్ పెట్టనున్నట్లు టీసీఎస్ చెప్పింది.గడిచిన రెండేళ్ల నుంచి తమ పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ దరఖాస్తుల సంఖ్య సింగిల్ డిజిట్‌లోనే ఉందని, గ్రీన్ కార్డులను సస్పెండ్ చేయడం వల్ల తమ వర్క్‌ఫోర్స్ స్ట్రాటజీలో మార్పు ఉండబోదని టీసీఎస్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. అమెరికా కార్మిక శాఖ ఇచ్చే ఆదేశాలకు అనుగుణం వ్యవహరించనున్నట్లు టీసీఎస్ తెలిపింది. గ్రీన్ కార్డుల పరిస్థితి ఎలా ఉన్నా.. తమ కంపెనీ మాత్రం అమెరికాలో సుమారు 15వేల మందిని రానున్న అయిదేళ్లలో రిక్రూట్ చేసుకోనున్నట్లు టీసీఎస్ పేర్కొన్నది.

# కేరళ మాజీ సీఎం విజయన్‌కు షాక్




కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన కుమార్తె వీణాకు చెందిన ఐటీ సంస్థలో అక్రమ లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలపై.. విజయన్ సహా పలువురిపై ఎఫ్ఐఆర్ నమోదుకు కేరళ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.
కేరళ మాజీ సీఎం విజయన్‌కు షాక్.. ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశంకేరళ మాజీ సీఎం, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన కుమార్తె వీణాకు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్‌కు కొచ్చి మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్(సీఎంఆర్ఎల్) నుంచి అక్రమ చెల్లింపులు జరిగాయన్న ఆరోపణలపై.. విజయన్ సహా వీణా, ఆమె భర్త, మాజీ మంత్రి మహమ్మద్ రియాస్ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు జస్టిస్ బదరుద్దీన్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం రాష్ట్ర విజిలెన్స్, అవినీతి నిరోధక విభాగాలకు ఉత్తర్వులు జారీ చేసింది.

**బీజేపీ బీఎల్ఏపై కేసు నమోదు**

2017-18, 2018-19 ఆర్థిక ఏడాదుల్లో సాఫ్ట్‌వేర్, కన్సల్టెన్సీ సేవల పేరుతో ఎక్సాలాజిక్‌కు సుమారు రూ.1.72 కోట్లు చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే.. 2023లో ఆదాయపు పన్ను శాఖ(ూజదీ) అధికారులు సోదాలు చేపట్టి ఈ వ్యవహారాన్ని బయటకు తీసుకొచ్చారు. ఆ తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ దర్యాప్తు చేపట్టాయి. ఈ వ్యవహారంలో ఎక్సాలాజిక్ సంస్థ మొత్తం రూ.2.73 కోట్లు పొందిందని ఎస్ఎఫ్ఐఓ అంచనా వేసింది.కాగా.. ఈ కేసులో విజయన్, వీణా, రియాస్ తదితరులపై అవినీతి నిరోధక చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తొలుత ఈడీ సిఫార్సు చేసింది.

అయితే.. నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా కాంగ్రెస్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వం రాష్ట్ర క్రైమ్ బ్రాంచ్‌తో ప్రాథమిక విచారణకు ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మాజీ సీఎం వీఎస్.అచ్యుతానందన్ వద్ద అదనపు ప్రైవేట్ కార్యదర్శిగా పనిచేసిన కేఎం.షాజహాన్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించింది. అయితే.. వీణా, ఎక్సాలాజిక్ సంస్థలు ఎలాంటి తప్పు చేయలేదని.. సదరు చెల్లింపులు చట్టబద్ధమైన వ్యాపార ఒప్పందాల్లో భాగమేనని సీపీఎం చెప్పుకొచ్చింది. కేవలం రాజకీయ ప్రలోభాల కారణంగానే ఈడీ సోదాలు జరిపిందని ఆరోపించింది.
మరోవైపు విజయన్ గతంలో విద్యుత్ మంత్రిగా ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి ఎస్ఎన్‌సీ లావలిన్ కేసులోనూ ఆయనపై సీబీఐ దర్యాప్తు జరిగింది. 1995-97 మధ్య కేరళలోని జలవిద్యుత్ ప్రాజెక్టుల ఆధునికీకరణ కోసం కెనడాకు చెందిన ఎస్ఎన్‌సీ లావలిన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్ర ఖజానాకు రూ.374.50 కోట్ల నష్టం వాటిల్లిందనే అభియోగాలపై నిందితుడిగా ఉన్నారు విజయన్.

# నోయిడాలోని జెవార్ ఎయిర్‌పోర్టుకు నరేంద్ర మోదీ పేరు.. ప్రకటించిన యూపీ సీఎం యోగి

: ఉత్తర ప్రదేశ్, నోయిడాలోని జెవార్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు ప్రధాని నరేంద్ర మోదీ పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. యూపీ రాజధాని లక్నోలో శుక్రవారం ఉన్నతస్థాయి క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్టుకు ప్రధాని మోదీ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.



గుజరాత్ సీఎంగా, ప్రధానిగా మోదీ ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మోదీ గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం యోగి చెప్పారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో వరుసగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీకి యోగి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో ఇండియా ప్రపంచవ్యాప్తంగా కొత్త గుర్తింపును పొందిందన్నారు. అలాగే, మానవతా విలువల్ని కాపాడారని ప్రశంసించారు. ఇదే సమయంలో మోదీ నాయకత్వంలో యూపీ వారసత్వపరంగా, అభివృద్ధి పరంగా కొత్త శకంలోకి అడుగుపెట్టిందన్నారు. మోదీకి, ఉత్తర ప్రదేశ్‌కు ఉన్న అనుబంధం ప్రత్యేకమైందని గుర్తు చేశారు. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య టీమిండియా స్పిరిట్ నడుస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో సమన్వయంతో పని చేస్తుందన్నారు.

యూపీ మంత్రుల బృందం ప్రధానికి ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని వివరించారు. 2017లో యూపీలో బీజేపీ అధికారంలోకి రాకముందు పరిపాలనలో అసమర్థత కనిపించేదన్నారు. రాష్ట్రంఓ కనీస వసతులు కూడా ఉండేవి కావని గుర్తు చేశారు. కానీ, మోదీ ప్రభుత్వ పాలన, పనితీరును స్ఫూర్తిగా తీసుకుని ఇక్కడ ప్రభుత్వ పాలనను అమలు చేస్తున్నట్లు యోగి చెప్పారు.

# సీజేపీ నిరసన కోసం అన్నింటినీ బంద్ చేయొద్దు

### కేంద్రానికి సూచించిన సుప్రీంకోర్టు

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో అక్టోబర్ 10, శనివారం ఆందోళన చేపట్టనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా జంతర్ మంతర్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను, రైలు సర్వీసులను ప్రభుత్వం రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టు స్పందించింది. నిరసన ఉన్నంతమాత్రాన రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు మూసివేయడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్లు, ఇతర స్థానిక రైల్వే స్టేషన్లను ప్రభుత్వం మూసివేయనుంది. శుక్రవారం రాత్రి 9.00 గంటల నుంచే వీటిని మూసివేయనున్నారు. అక్టోబర్ 10, శనివారం కూడా పూర్తిగా మూసి ఉంటాయి. ఎటువంటి ఆందోళన, హింస తలెత్తకుండా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈ నిర్ణయం వల్ల లక్షలాది ప్రజలు ఇబ్బందులు పడతారని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ



జరిపింది.ఆందోళన కార్యక్రమాలు ఉన్నంతమాత్రాన అన్ని మెట్రో స్టేషన్లను మూసివేసి, రైల్వే సేవలు నిలిపివేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలా మూసివేయడం వల్ల గురుగ్రామ్, ఈస్ట్ ఢిల్లీ, సౌత్ ఢిల్లీ సహా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది. ప్రజా రవాణా వ్యవస్థను మొత్తం నిలిపివేయకూడదని, ప్రత్యామ్నాయా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. ఇదే సమయంలో పౌరుల భద్రత విషయంలో రాజీ పడకూడదని సూచించింది. దీనిపై ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ.. ఈ విషయంపై ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. ఇదే సమయంలో నిరసనలకు వేదికవుతున్న జంతర్ మంతర్ అంశంపై కోర్టు స్పందించింది. ఇందుకోసం ప్రత్యామ్నాయ వేదికల్ని సిద్ధం చేయొచ్చు కదా అని సూచించింది. జంతర్ మంతర్ ప్రదేశం చాలా చిన్నగా ఉందని, ఇది ఉన్న ప్రదేశం కూడా ఇతర ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఉందని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అంతేకాదు.. నిరసనకారులు ఆహారం తీసుకునేందుకు, శానిటేషన్‌కు, అంబులెన్సులు రావడానికి ఇబ్బందిగా ఉందని కోర్టు తెలిపింది. ధర్నాలు, నిరసనల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించింది




## ఒక్కసారిగా పెరిగిన గోల్డ్, సిల్వర్ ధరలు.. ఎంతో తెలిస్తే

శుక్రవారం బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. డిమాండ్ పెరగడంతో పాటు డాలర్ బలహీనపడటంతో ధరలు అమాంతం పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశంలో శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1,140 మేర పెరిగి రూ.1,36,200కు చేరింది. 22 క్యారెట్ గోల్డ్ ధర కూడా సుమారు వెయ్యి మేర పెరిగి రూ.1,24,850కు చేరుకుంది. వెండి ధర కూడా జోరందుకుంది. నిన్నటితో పోలిస్తే నేడు కిలో వెండి ధర ఏకంగా రూ.4 వేల మేర పెరిగి రూ.2,42,000కు చేరింది

నగరాల వారీగా చూస్తే చెన్నైలో 24 క్యారెట్ బంగారం స్పాట్ రేటు రేటు అత్యధికంగా రూ.1,37,240గా ఉంది. ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో రూ.1,36,200గా ఉంది. ఇక చెన్నైలో 22 క్యారెట్ స్పాట్ 10 గ్రాముల గోల్డ్ రేటు 1,25,800గా ఉంటే, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ వంటి నగరాల్లో రూ.1,24,850గా ఉంది. చెన్నైలో కిలో వెండి రేటు రూ.2.6 లక్షలకు చేరింది. ముంబై, బెంగళూరులో నగరాల్లో రూ.2.42 లక్షలుగా, హైదరాబాద్‌లో రూ.2.60 లక్షలుగా ఉంది.

ఇక బంగారం ఫ్యూచర్స్ (ఏప్రిల్) ధర రూ.721 మేర పెరిగి రూ.1,40,424కు చేరుకుంది. కిలో వెండి ఫ్యూచర్స్ (మార్చ్) ధరలు కూడా భారీగా పెరిగాయి. ఒకానొక దశలో దాదాపు 7 వేల మేర పెరిగి రూ. 2,43,443ల గరిష‘స్థాయిని తాకింది. ప్రస్తుతం రూ.2,39,041 వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే ఇది దాదాపు రూ. 3 వేలు ఎక్కువ.

# మార్చి వరకూ వర్క్ ఫ్రమ్ హోమ్..

## భారత్‌లోని హెచ్-1బీ ఉద్యోగులకు అమెజాన్ అనుమతి




వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్స్‌లో జాప్యం కారణంగా భారత్‌లో ఉండిపోయిన తమ హెచ్-1బీ ఉద్యోగులు అమెజాన్ గుడ్ న్యూస్ చెప్పింది. మార్చి వరకూ వారికి వర్క్ ఫ్రమ్ హోమ్‌ను అనుమతిస్తున్నట్టు తెలిపింది. ఉద్యోగులు ఆఫీసుకు తప్పనిసరిగా రావాలని మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు స్పష్టం చేసిన తరుణంలో అమెజాన్ ఈ నిర?యం తీసుకోవడం గమనార్హం

జాతీయ మీడియా కథనాల ప్రకారం, అంతర్గత ప్రకటనలో అమెజాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. డిసెంబర్ 13 మొదలు భారత్‌లో వీసా అపాయింట్‌మెంట్ రీషెడ్యూలింగ్ కోసం వేచి చూస్తున్న హెచ్-1బీ వీసాదారులను వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అనుమతిస్తున్నట్టు తెలిపింది. మార్చి 2 వరకూ వారికి ఈ వెసులుబాటు ఉంటుందని తెలిపింది.

అయితే.. వారి కార్యకలాపాలపై కొన్ని పరిమితులు కూడా విధించింది అమెజాన్. కస్టమర్లతో చర్చలు, కోడింగ్, వ్యూహాత్మక నిర?యాలు ఏవీ తీసుకోవడానికి వీల్లేదని తెలిపింది. కోడింగ్‌కు సంబంధించి సమస్యల పరిష్కారం, టెస్టింగ్ వంటివి చేపట్టేందుకు వారికి అనుమతి లేదు. అంతేకాకుండా, భారత్‌లో ఉన్న సమయంలో వారెవరూ ఇక్కడి అమెజాన్ సంస్థలకు వెళ్లకూడదు.

ఇక మార్చి 2 తరువాత వీసా అపాయింట్‌మెంట్స్ ఉన్న వారిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

హెచ్-1బీ వీసా విధానానికి ట్రంప్ ప్రభుత్వం భారీ మార్పులు చేయడంతో అనేక అమెరికా సంస్థలు ఇక్కట్ల పాలవుతున్నాయి. వీసా జారీకి ముందు అభ్యర్థుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వీసా రెన్యూవల్స్‌కు సంబంధించిన అపాయింట్‌మెంట్ డేట్స్ జూన్ వరకూ వాయిదాపడ్డాయి. దీంతో, అమెరికాను వీడొద్దంటూ గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు తమ హెచ్-1బీ వీసా ఉద్యోగులకు సూచించాయి.

## నెయ్యిని రోజూ ఉదయాన్నే పరగడుపునే తింటే కలిగే అదుతమైన లాభాలు ఇవే..!



ఏ పాలతో తయారు చేసే పదార్థాల్లో నెయ్యి కూడా ఒకటి. నెయ్యి మన ఆహారానికి చక్కటి రుచిని అందిస్తుంది. నెయ్యితో మనం అనేక తీపి వంటకాలను తయారు చేసుకుని తింటూ ఉంటాం. నెయ్యితో చేసే వంటకాలను అందరూ ఇష్టపడతారని చెప్పవచ్చు. నెయ్యిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఆయుర్వేదంలో నెయ్యిని అనేక చికిత్సల్లో ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఆహారంతో కలిపి నెయ్యిని తీసుకోవడానికి బదులుగా నెయ్యిని ఉదయం పూట తీసుకోవడం వల్ల మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. మన ఉదయాన్ని నెయ్యితో ప్రారంభించడం వల్ల మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాల గురించి వారు వివరిస్తున్నారు.

జీర? వ్యవస్థకు..

నెయ్యిని తీసుకోవడం వల్ల జీర?క్రియ మెరుగుపడుతుంది. జీర?శయాంతర ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రేగు కదలికలు మెరుగుపడతాయి. దీంతో ఆహారం సులభంగా జీర?మవుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది దాని యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలకు ప్రసిద్ది చెందింది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాల వల్ల పేగు ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నెయ్యిలో శోథ నిరోధక లక్షణాలు కూడా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల వాపులు, నొప్పులు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. నెయ్యిని తీసుకోవడం వల్ల విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి పోషకాలను మన శరీరం ఎక్కువగా గ్రహించుకుంటుంది. దీంతో శరీరంలో ఆయా విటమిన్ల లోపం లేకుండా ఉంటుంది.

మెదడు పనితీరుకు..

నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో, జ్ఞాపకశక్తిని పెంచడంలో, ఏకాగ్రతను పెంచడంలో కూడా నెయ్యి మనకు సహాయపడుతుంది. నెయ్యిని తీసుకోవడం వల్ల శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అంతేకాకుండా దీనిలో ఉండే కొవ్వులు, విటమిన్లు చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నెయ్యిని ఉదయం పూట తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. నెయ్యిని తీసుకోవడం వల్ల గుండె, ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



## రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు.. ఎందుకంటే..?

మనం తీసుకునే ఆహారంపైనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మన ఆరోగ్యమే కాకుండా మన నిద్ర కూడా మనం తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుందని మీకు తెలుసా. మారిన జీవన విధానం కారణంగా మనలో చాలా మంది జంక్ ఫుడ్ ను తీసుకుంటూ ఉన్నారు. ఇది మన నిద్రపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. నిద్రలేమి సమస్యలు కూడా తలెత్తుతాయి. అంతేకాకుండా రాత్రి పూట సరిగ్గా నిద్రించకపోవడం వల్ల మరుసటి రోజు చిరుతిళ్లను తినాలనే కోరిక కలుగుతుంది. కనుక మనం నిద్రించే ముందు తీసుకోవాల్సిన ఆహారంపై తగిన శ్రద్ధ చూపించడం చాలా అవసరం. మనం తీసుకునే భోజనమే మన నిద్ర నాణ్యతను ప్రభావితం చేస్తుంది. కనుక రాత్రి భోజన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. రాత్రి భోజనంలో కొన్ని ఆహారాలను నిషేధించాలి. రాత్రి భోజనంలో తీసుకోకూడని కొన్ని ఆహారాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

కారంగా ఉండే ఆహారాలు..

కారంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీని వల్ల నిద్రపోవడం కష్టమవుతుంది. కనుక వీటికి బదులు నిద్రించే ముందు హెర్బల్ టీ లేదా పెరుగన్నం వంటి ఆహారాలను తీసుకోవడం మంచిది. కాఫీ, టీ లలో కెఫీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే కెఫీన్ శరీరంలో గంటల తరబడి ఉంటుంది. ఇది నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. కనుక కెఫీన్ కు బదులుగా గోరు వెచ్చని పాలు, హెర్బల్ టీ లను తీసుకోవడం ఉత్తమం. మద్యం తీసుకోవడం వల్ల మొదట్లో నిద్రపోయినప్పటికీ ఇది నిద్ర చక్రానికి ఆటంకం కలిగిస్తుంది. ఫలితంగా నిద్రలేమితో పాటు నిద్ర నాణ్యత కూడా లోపిస్తుంది. కనుక నిద్రించే ముందు ఆల్కహాల్ ను తీసుకోకపోవడమే మంచిది. కొవ్వు ఉండే ఆహారాలు సులభంగా జీర?మవ్వవు. దీంతో కడుపులో అసౌకర్యం, నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక నిద్రించే ముందు పండ్లు, కూరగాయలు వంటి ఆహారాలను తీసుకోవాలి.

చక్కెర ఆహారాలు..

చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల శక్తి తగ్గిపోతుంది.నిద్రపోవడం కష్టంగా మారుతుంది. కనుక నిద్రించే ముందు చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోకూడదు. నిద్రించే ముందు ఎక్కువగా భోజనం చేయడం వల్ల కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. కనుక పడుకోవడానికి కొన్ని గంటల ముందుగానే తేలికగా జీర?మయ్యే ఆహారాన్ని తీసుకోవాలి.

## గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే వెల్లుల్లి..



వంటల్లో ఉపయోగించే వివిధ పదార్థాల్లో వెల్లుల్లి ఒకటి. దీనిని ఎంతో కాలంగా మనం వంటల్లో వాడుతున్నాం. వెల్లుల్లిని వంటలల్లో వేయడం వల్ల వంటల రుచి పెరుగుతుంది. అంతేకాకుండా మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే క్రియాశీలక పదార్థం ఉంటుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవలి అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. లిపిడ్ ప్రొఫైల్స్, గ్లైసెమిక్ ఇండెక్స్, రక్తపోటు, ఆక్సీకరణ ఒత్తిడి వంటి వాటిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతో దోహదపడుతుంది. గుండె ఆరోగ్యానికి వెల్లుల్లి ఏవిధంగా సహాయపడుతుందో వైద్యులు వివరిస్తున్నారు.

రక్తపోటును తగ్గించడం..

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె మొత్తం పనితీరును మెరుగుపరచడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో వెల్లుల్లి మనకు ఎంతో ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడతాయి. దీంతో తీవ్రమైన గుండె సమస్యల బారిన పడాల్సి వస్తుంది. కనుక వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె పనితీరు మెరుగుపడడంతో పాటు గుండె కండరాలు బలంగా తయారవుతాయి.

రక్తాన్ని పలుచగా చేస్తుంది..

వెల్లుల్లిలో ఉండే సమ్మేళనాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తాయి. దీంతో గుండె జబ్బుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. అయితే రక్తం పలుచగా అవ్వడానికి మందులు వాడే వారు వెల్లుల్లిని వాడే విషయంలో జాగ్రత్త వహించాలి. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల తలెత్తే ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి.



# రామ్ చరణ్ కీలక నిర్ణయం..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంరామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా 'ఆర్‌సీ17'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారుతాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో 'జంజీర్' సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో 'తుఫాన్' పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# ప్రభాస్ 'ఫౌజీ' కొత్త రిలీజ్ డేట్ ఇదేనా..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాలపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయన చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉండగా, వాటిలో పీరియడ్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా కొత్త విడుదల తేదీపై ప్రచారం మొదలైంది. తొలుత డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించిన ఈ సినిమాను వాయిదా వేసి, 2027 మార్చి 18న విడుదల చేయాలని చిత్రబృందం ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ తేదీపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు'ఫౌజీ' చిత్రీకరణ ప్రస్తుతం కీలక దశలో ఉన్నట్లు సమాచారం. సినిమాలోని భారీ యాక్షన్ సన్నివేశాలను పూర్తి చేయడంపై చిత్రబృందం దృష్టి పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆలయం నేపథ్యంలో రూపొందించిన ప్రత్యేక సెట్‌లో ఇంటర్వెల్ ఫైట్‌ను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 15 నుంచి క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ ప్రారంభించనున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. డిసెంబర్ మొదటి వారానికల్లా ప్రభాస్‌కు సంబంధించిన ప్రధాన సన్నివేశాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. మిగిలిన యాక్షన్ ఎపిసోడ్ల చిత్రీకరణ కూడా పూర్తయితే, సినిమా తదుపరి నిర్మాణానంతర పనులపై చిత్రబృందం దృష్టి సారించనుంది. అయితే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉందిఅక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా 'ఫౌజీ' నుంచి ప్రత్యేక గ్లింప్స్ లేదా టీజర్‌ను విడుదల చేయనున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ వీడియోతో సినిమా ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే పుట్టినరోజు కానుకగా ఏదైనా వీడియోను విడుదల చేస్తారా? చేస్తే అది గ్లింప్సా, టీజరా? అనే విషయాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.ప్రభాస్ కొత్త లుక్, సినిమాలోని పాత్ర స్వభావం, యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిన్నపాటి దృశ్యాలు బయటకు వస్తే అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే పుట్టినరోజు అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. ఈ సినిమాలో ప్రభాస్ యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని ప్రచారం జరుగుతోంది.

# నితిన్ కంబ్యాక్‌పై ప్రత్యేక ఫోకస్.. 'అలియాస్ రుక్మిణి' రిలీజ్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం ఓ మంచి విజయాన్ని అందుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. వరుస పరాజయాల తర్వాత బలమైన కంబ్యాక్ ఇవ్వాలని ప్రయత్నిస్తున్న ఆయన.. తాజాగా 'అలియాస్ రుక్మిణి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మురళికాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో వైష్ణవి చైతన్య కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది.తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. నితిన్‌కు సంబంధించిన ఓ సింపుల్ పోస్టర్‌ను విడుదల చేస్తూ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. డిసెంబర్ 4న 'అలియాస్ రుక్మిణి' చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో నితిన్ అభిమానుల్లో ఈ సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.ఈ సినిమాతోనైనా నితిన్ తిరిగి విజయాల బాట పడతారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కథల ఎంపికలో కొత్తదనం చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవాలని చూస్తున్న నితిన్‌కు ఈ చిత్రం ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి. ముఖ్యంగా రొమాంటిక్ కామెడీ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. మరోవైపు, ఈ చిత్రానికి నేచురల్ స్టార్ నాని నిర్మాతగా వ్యవహరిస్తుండటం కూడా సినిమాపై అంచనాలు పెరగడానికి ఒక కారణంగా నిలుస్తోంది.

# యష్ 'టాక్సిక్'కు మరో షాక్.. రూ.200 కోట్ల ఓటీటీ డీల్‌పై నీలినీడలు!

కన్నడ రాకింగ్ స్టార్ యష్‌కు 'కేజీఎఫ్' సిరీస్ ఎలాంటి గుర్తింపును తీసుకొచ్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాలతో దేశవ్యాప్తంగా భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్న ఆయన.. తదుపరి చిత్రాల విషయంలో ఎంతో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో కలిసి 'టాక్సిక్' అనే భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ బిజినెస్‌పై తాజాగా పలు వార్తలు వినిపిస్తున్నాయి. 'టాక్సిక్' సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. యష్ చాలా కాలం తర్వాత హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కుల విషయంలో భారీ మొత్తంలో బిజినెస్ జరగనుందనే ప్రచారం సాగింది

ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. తొలుత ఈ ఒప్పందం విలువ సుమారు రూ.200 కోట్ల వరకు ఉండొచ్చని ప్రచారం జరిగింది. అయితే తాజా ప్రచారం ప్రకారం, సినిమా హక్కుల కోసం మొదట అనుకున్న స్థాయిలో డిమాండ్ లేదని తెలుస్తోంది. రూ.200 కోట్లుగా వినిపించిన ఓటీటీ డీల్ విలువ రూ.30 కోట్లకు తగ్గినట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, ఈ మొత్తం విషయంలోనూ తుది ఒప్పందం కుదిరిందా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ వార్తలపై చిత్రబృందం లేదా సంబంధిత ఓటీటీ సంస్థ అధికారిక ప్రకటన చేయలేదు.'కేజీఎఫ్' సినిమాల తర్వాత యష్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించడానికి చాలా సమయం తీసుకున్నారు. చివరకు గీతూ మోహన్‌దాస్



దర్శకత్వంలో 'టాక్సిక్' చిత్రాన్ని ప్రారంభించారు. విభిన్నమైన కథాంశం, భారీ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# శర్వానంద్ 'భోగి' నుంచి జానపద గీతం విడుదల

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో శర్వానంద్ ఈసారి మాస్ హీరోగా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో ఆయన నటిస్తున్న యాక్షన్ డ్రామా 'భోగి'పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాలోని యాక్షన్‌తో పాటు ఇతర అంశాలను పరిచయం చేయగా.. తాజాగా చిత్రబృందం తొలి పాటను విడుదల చేసింది. 'ఎగిలి వరంగ' పేరుతో వచ్చిన ఈ జానపద గీతం పల్లె జీవనశైలిని, అక్కడి ప్రజల సంస్కృతిని అందంగా ఆవిష్కరిస్తోంది. 'ఎగిలి వరంగ' పాటలో గ్రామీణ జీవితంలోని ఎన్నో కోణాలను చూపించారు. తెల్లవారుజామున పల్లెల్లో మొదలయ్యే సందడి, తమ తమ పనులకు వెళ్లే




ప్రజలు, వారి వృత్తులు, కుటుంబాల మధ్య ఉండే అనుబంధాలు వంటి అంశాలను పాటలో పొందుపరిచారు. గ్రామంలోని పెద్దల పట్ల ప్రజలు చూపించే గౌరవం, పటేల్ పట్ల ఉండే మర్యాదను కూడా ఈ గీతం ప్రతిబింబిస్తోంది.పల్లె ప్రజలు తమ కష్టాలను లెక్కచేయకుండా రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యే విధానాన్ని పాటలో సహజంగా చూపించారు.